# రైతుల యొక్క భూ సమస్యలు తీర్చే చట్టమే భూభారతి చట్టం

**ప్రజల అభిప్రాయాల మేరకే రూపొందించిన చట్టం**
**పేద ప్రజలకు కన్నీరు తుడిచే పేదలకు భద్రత కల్పించే ప్రభుత్వమే ఇందిరమ్మ ప్రభుత్వం**
**వందేళ్ళ కనుగుణంగా రూపొందించిన చట్టం భూ భారతి చట్టం**
**అవసరమైతే ప్రజలు సూచించిన అంశాలను సవరణ ద్వారా చట్టంలో చేరుస్తాం**
**రైతుల కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి**
**రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జూపల్లి కృష్ణారావు**





**నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి హెలికాప్టర్ ద్వారా చేరుకోగా హెలిపాడ్ దగ్గర పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం నాగర్ కర్నూల్ మండల పరిధిలో గల గగ్గలపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం- 2025 పై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా మంత్రులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. భూభారతి చట్టం వందేళ్లకు సరిపడా విధంగా ఉందన్నారు అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం అన్న మాటను నిలబెట్టుకున్నామని, ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా తీర్చనున్నట్లు తెలియజేశారు. నాలుగు గోడల మధ్య చుట్టాల కొరకు రూపొందించిన ధరణి చట్టాన్ని రూపుమాపి రాష్ట్ర ప్రజలందరి భూ సమస్యలు తీర్చే భూభారతి చట్టంగా ప్రజల కొరకు తీసుకొచ్చామని వివరించారు. ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. 2020 ధరణి చట్టంలో సాదాబైనామా అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదాబైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రైతుల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు . ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో ఏదైనా సమస్య పరిష్కారం కోసం దరఖాస్తు చేస్తే వెయ్యి రూపాయలు ఇవ్వాల్సి ఉండేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా. దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సామాన్య ప్రజానీకానికి మేలు జరుగుతుందని తెలియజేశారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు సాగు భూములను ప్రజలకు ఇచ్చిన చరిత్ర అని, ఇందిరమ్మ ప్రభుత్వంలో భూ సమస్యలు లేని ప్రభుత్వంగా ఉండబోతుందన్నారు. భూమి సాగు చేసుకుంటూ భూమిపై హక్కు లేని అర్హులైన ప్రతి పేదవారికి భూమిపై హక్కులు కల్పిస్తామని తెలిపారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సంవత్సరం కాలం పాటు ఇతర రాష్ట్రాలలోని చట్టాల్ని అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపకల్పన చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వ కాలంలో ధరణి చట్టం ద్వారా రైతులు తమకు వారసత్వంగా వచ్చిన భూమి హక్కులలో అనేక సమస్యల వల్ల ప్రత్యక్ష నరకం అనుభవించారని గుర్తు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రతిపక్షాలు అవాస్తవాల్ని వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వాటిని గుర్తించి పేద ప్రజల అభ్యున్నతికై పాటుపడే ఇందిరమ్మ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు .పేదల ప్రజలకు సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ, రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనుందని తెలిపారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా రూపొందించిన భూభారతి చట్టం చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని తెలిపారు. భూభారతి చట్టం అమలైన తర్వాత ప్రజలు భూభారతి చట్టం ముందు భూభారతి చట్టం తర్వాత అని మాట్లాడుకుంటారని వివరించారు. భూభారతి చట్టం రైతులందరికీ చుట్టంలా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న అనుబంధం తెలుస్తుందని, భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవల్సిన అవసరం లేదనీ, భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేసిందని అన్నారు.స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ మేలు జరిగేలా భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తుల,దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ భూ సమస్యలు తీర్చేందుకే భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. భూభారతి చట్టం పై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా సమగ్ర వివరాలు తెలుసుకోవాలని,నూతన చట్టాన్ని రైతులు అవగాహన చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆవకాశము లేదని, ధరణి వల్ల రైతులకు అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ధరణి చట్టం ద్వారా బాధింపబడ్డ రైతులందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు అనుగుణమైన భూ సమస్యల పరిష్కారానికి భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతుల భూ సమస్యలను నేరుగా వారి స్వగ్రామంలోనే రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తారని తెలియజేశారు. భూభారతి చట్టం తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ధరణి ద్వారా భూమి లేని వారికి భూమి ఉన్నవారికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలన్నీ తొలగిపోతాయని తెలియజేశారు. ధరణి లో సమస్యలు అన్నీ ఇన్ని కాదన్నారు. అందుకే ధరణి నీ బంగాళ ఖాతం లో కలిపి భూ భారతి చట్టాన్ని తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, అదే చేసి చూపించారని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని సాహసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు.వనపర్తి శాసనసభ్యులు తుడిమేఘారెడ్డి మాట్లాడుతూ ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామన్న వాగ్దానంతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు ధరణి స్థానంలో భూభారతి చట్టం ప్రజల ముందుకి తీసుకొచ్చిందని తద్వారా భూ సమస్యలు లేని రైతాంగాన్ని చూడబోతున్నామని వివరించారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి పర్వదినాన భారతి చట్టం ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ధరణి చట్టంలో అధికారులకు ఎలాంటి అధికారం లేకుండా ఉండేదని కానీ భూభారతి చట్టంలో అధికారులకు అధికారాన్ని కట్టబెట్టిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతో రైతులకు ఉన్న భూ సమస్యలను గ్రామీణ స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ భూభారతి చట్టం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. భూభారతి చట్టం- 2025పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో భూ సమస్యలకు వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు.ఈ అవగాహన సదస్సుకు అల%శీ%పూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వెంకటరమణ , అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, ఆర్డీవోలు, తాహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లస్థలాలు ఇండ్లు అందించాలి

**కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందించాలి**
**అక్రిడిటేషన్ల జారి ప్రక్రియను ప్రారంభించాలి**
**టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సారథ్యంలో మంత్రి పొంగులేటికి వినతి**

**నాగర్ కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**
నాగర్ కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఇండ్ల సమస్య చాలా కాలంగా పెండింగ్ లో ఉందని. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ వారి అర్హతను గుర్తించి ప్రభుత్వపరంగా ఇ%శీ%డ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లను మంజూరు చేయాలని కోరుతు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,హెచ్-143 యూనియన్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జాతీయ నాయకులు జెమిని సురేష్, ఉమా శంకర్ హౌదేకార్, మహమ్మద్ రవూఫ్, టి యు డబ్ల్యూ జే యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ రావు, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం అందించారు. అంతకుముందు మంత్రి పొంగులేటికి జర్నలిస్టులు శాలువలు పూల బొకేలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. వినతిపత్రంలో జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు మండల కేంద్రాలలో ప్రభుత్వపరంగా భూములను గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు అందించడంలో జాప్యం జరుగుతుందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని నియోజ వర్గాలు, మండల కేంద్రాలలో ప్రభుత్వపరంగా స్థలాలను గుర్తించడం జరిగింది. మరికొన్ని ప్రాంతాలలో ఇళ్ల స్థలాలను గుర్తించాల్సి ఉందన్నారు. కాగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను అందించడంలో ప్రభుత్వ నిబంధనల వల్ల జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే జర్నలిస్టుల కోసం గుర్తించిన స్థలాలలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరగా మంత్రికి అందించిన వినతిపత్రం కలెక్టర్ బాదావత్ సంతోష్ కు అందించి సమస్యను పరిష్కరించాలని మంత్రి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ ను ఆదేశించారు.




**జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించాలి**

అర్హులైన జర్నలిస్టులు అందరికీ హెల్త్ కార్డులు అందించాలి. అదేవిధంగా ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.అక్రిడేషన్ల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలిఅర్హులైన ప్రతి జర్నలిస్టు కు అక్రిడేషన్ అందించేందుకు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని మంత్రికి అందించిన వినతిపత్రంలో కోరారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు మూడు నెలల పాటు ఎక్స్ టెన్షన్ చేయడం ద్వారా ఏడాది కాలంగా అర్హులైన ఇతర జర్నలిస్టులు అక్రిడేషన్ అందక ఇబ్బందులు పడుతున్నారు. కావున అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడేషన్లను జారీ చేయాలని అందుకోసం ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ల నాయకులు రాజేష్ గౌడ్, శేఖరా చారి, అచ్చంపేట నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్, శేఖర్,తెంజు జిల్లా కార్యదర్శి సత్య నారాయణ, మొహమ్మద్ ముస్తాక్, పుల్లయ్య,నరసింహ,గోవిందు సాజిద్, బాలస్వామి,సత్యం, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, ఆవుల భాస్కర్ బాబు, అహ్మదుల్లా ఖాన్, ఇర్ఫాన్ ఖాన్,సాదిక్, సురేష్, శేఖర్, బాలు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు టీకాలు వేయాలని వినతి

**స్పందించిన డి ఎం హెచ్ ఓ స్వరాజ్య లక్ష్మి**

**నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో, మక్కాకు వెళ్లే హజ్ యాత్రికలకు ఆరోగ్య పరీక్షలు,టీకాలు చేయాలని జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి. స్వరాజ్యలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు. హజ్ సొసైటీ ప్రెసిడెంట్ షేక్ ఫరీద్ అహ్మద్ మాట్లాడుతూ ఈనెల 26న శనివారం నాడు రూబీ గార్డెన్ లో , మక్కాకు వెళ్లే 27 మంది హజ్ యాత్రికులకు సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి రానున్నారని తెలిపారు. డి. ఎం. హెచ్. ఒ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు శారీరక ఆరోగ్య పరీక్షలు, రక్త మూత్ర పరీక్షలు నిర్వహించి, వారికి మైనింగో కోకల్ మేనిం జై టీస్, ఎస్ ఐ వి, ఓరల్ పోలియో వ్యాక్సిన్ లను వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీకా కరణ అధికారి డాక్టర్



రవికుమార్, జిల్లా హజ్ సొసైటీ సభ్యులు ఇబ్రహీం, మౌలాపీరా పాల్గొన్నారు

## ఈనెల 21న సయ్యద్ సదరుద్దీన్ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

**21న గందోత్సవం - ఖవాలీ 22 ఫాతీహా ఖాని అన్నదానం**
**23 న దీపారాధన అన్నదానం**

**నాగర్ కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డునగల హజ్రత్ సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు ఈనెల 21వ తేదీన ప్రారంభమవుతాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు.21వ తేదీ సోమవారం రాత్రి 8 గంటల 30 నిమిషాలకు మహబూబ్ సుభాని వీధి లోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలుదేరి పట్టణ ప్రధాన రహదారి గుండా నాగనూలు రోడ్డుకు చేరుకొని గంధం హజరత్ సయ్యద్ షా రహమతుల్లా అలై దర్గాకు చేరుకుంటుందన్నారు. రాత్రి గంధం అనంతరం దర్గాలో చాదర్ల సమర్పణ ప్రత్యేక భక్తి కార్యక్రమాలతో పాటు ఫాతిహాలు అనంతరం ఖవ్వాలి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దీన్ చిస్తిఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో మహబుబ్ సుభాని వీధిలోని షేఖ్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలు దేరి భక్తి వచనాలు,డప్పు సాధనతో దర్గా వద్దకు గంధం చేరుకుంటుంది. అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు,అన్న,ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయి. మరుసటి రోజు 22 వ తేదీ మంగళ వారం ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. మూడ వ రోజు 23వ తేదీ బుధ వారం రోజు దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం)తో పాటు ధార్మిక,ఆ ధ్యాత్మిక,అన్నదాన కార్రయ్యమాలు ఉంటాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు.



## కల్తీకల్లు మత్తు మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు

**జుక్కల్ ప్రతినిధి ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**
బిచ్కుంద మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కల్తీకల్లు మత్తు మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నార్కోటిక్ శాఖ డి.ఎస్.పి బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కల్తీకల్లు మత్తు మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.యువత కేవలం మత్తు పదార్థాలకు బానిసగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తమ తల్లిదండ్రుల యొక్క విలువలను కాపాడి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ జగడం నరేష్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఎస్సై మోహన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పలు శాఖల సిబ్బంది ప్రజలు ఉన్నారు.



## విద్యుత్ షాక్ తో మరణించిన కొక్కు నడిపి గంగారాం కుటుంబానికి అండగా నిలిచిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్**

**కోరుట్ల రూరల్ ఏప్రిల్ 19: (అక్షరం న్యూస్)**

కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పూర్ గ్రామానికి చెందిన కొక్కు నడ్పి గంగారాం ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే సంజయ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నడ్పి గంగారాం కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా భీమా ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించి శనివారం రోజున స్వగృహంలో కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, నాయకులు పిడుగు సందయ్య, ఇప్ప రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు నత్తి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

